**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

**తేది : 23.08.2015**
**విజయవాడ**

రాజధాని పరిధిలో భూసేకరణకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను వ్యతిరేకిస్తూ రాస్తారోకో చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను, రైతులను అరెస్టు చేయడాన్ని సిపియం రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

భూసమీకరణకు భూమి ఇవ్వకుండా ఉన్న రైతులనుండి భూమిని తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ నోటిఫికేషన్లు జారీ చేస్తోంది.

దీనికి నిరసనగా ప్రకాశం బ్యారేజీ వద్ద ఈ రోజు రాస్తారోకో చేస్తున్న వారిని అరెస్టు చేసి పెదకాకాని పోలీస్ స్టేషనుకు తరలించారు. అరెస్టు చేసిన వారిలో సిపియం నాయకులు సి.హెచ్.బాబూరావు, జె.శివశంకర్, రవి మరియు నవీన్ తదితరులు వైకాపా నాయకులు శ్రీనివాస్ రెడ్డితోపాటు రైతులు కూడా వున్నారు. వారిని తక్షణమే విడుదల చేయాలని సిపియం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. భూసేకరణ నోటిఫికేషన్ ఆలోచనల్ని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి